మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేయాలి

కులకచర్ల, జూన్ 10 : హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు గ్రామాల్లో ఉపాధిహామీ కూలీల ద్వారా గుంతలు తీయించి సిద్ధం చేయాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణనాయక్ తెలిపారు. సోమవారం కులకచర్ల మండల పరిధిలోని చింతల్‌కుంటతండాలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా హరితహరంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి కూలీకి 100రోజులు పనిదినాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ చంద్రమౌళి, కూలీలు పాల్గొన్నారు.

పాఠశాల పనుల పరిశీలన..

మండల పరిధిలోని చింతల్‌కుంటతండా పాఠశాల, బిందెంగడ్డతండా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా నిర్వహిస్తున్న పనులను ఎంపీడీవో రామకృష్ణనాయక్ పరిశీలించారు. పనులు 11వ తేదీవరకు పూర్తి చేసి పాఠశాలలను ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఆయన వెంట అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ సర్వే పనులు..

కులకచర్ల మండలంలోని బిందెగడ్డతండా పాఠశాలలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సర్వే పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. సర్వే పనులను యాప్‌లో సక్రమంగా నమోదు చేయాలని అన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన బీజేపీ నాయకులు

కులకచర్ల / పరిగి, జూన్ 10 : తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌ను వేర్వేరుగా కలిసిన పరిగి బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంటయ్యగుప్తా, బీజేపీ జిల్లానాయకులు రాముయాదవ్, బాలకృష్ణ ఢిల్లీ వెళ్లి మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

గ్రామాల్లో కొనసాగుతున్న బడిబాట
పాఠశాలల్లో చేర్పించాలని ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

కులకచర్ల/పరిగి, జూన్ 10 : ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబర్ 2 పాఠశాల ఉపాధ్యాయులు అమర్నాథ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని విద్యారణ్యపురి, కిష్టమ్మగుడితండా, చిగురాల్‌పల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం, రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు. దీనితో పాటు స్కాలర్‌షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, బాలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉజ్వల భవిత

కొడంగల్ : బడీడు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

దోమ : మండల పరిధిలోని బొంపల్లి కాంప్లెక్స్ పరిధిలోని బొంపల్లి, బాసుపల్లి గ్రామాల్లో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవో హరిశ్చందర్ ఇంటింటి వెళ్లి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులను వివరించారు. వారి వెంట ఎంపీడీవో మహేశ్‌బాబు, హెచ్ఎంలో వెంకట్, సుహాసిని, ఉపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కులకచర్ల : ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలని కులకచర్ల జడ్పీటీసీ రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం చౌడాపూర్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో చౌడాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తౌవుర్యనాయక్, చౌడాపూర్ మండల సమాఖ్య అధ్యక్షురాలు అలవేలు, ఆర్ఐ లింగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట : బడిబాట కార్యక్రమం మండలంలో ఉత్సాహంగా కొనసాగుతుంది. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం వంటి సౌకర్యాలను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. సోమవారం తుంకిమెట్ల, ఏర్పుమళ్ల, రేగడిమైలారం, దుప్‌చెర్లలో నిర్వహించిన బడిబాటలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిని బడికి పంపించాలి

కులకచర్ల : గ్రామాల్లో బడిబయట ఉన్న ప్రతి విద్యార్థిని బడికి పంపించాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణనాయక్ తెలిపారు. సోమవారం కులకచర్ల మండల పరిధిలోని బిందెంగడ్డతండాలోని బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిందెంగడ్డతండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఎఫ్ఏ చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిగిలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్ : ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, పాల్గొన్న విద్యార్థులు

దోమ : బొంపల్లి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో హరిశ్చందర్

చౌడాపూర్ మండల కేంద్రంలో ..

బొంరాస్‌పేట: రేగడిమైలారంలో..

కులకచర్ల మండలం బిందెంగడ్డతండాలో ..

పూడూరులో పాఠ్యపుస్తకాలను తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు

పాఠ్యపుస్తకాల పంపిణీ

పూడూరు, జూన్ 10: మండల విద్యావనరుల కేంద్రం నుంచి పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. పూడూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మొత్తం 52 ఉన్నాయి. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 18,020 పాఠ్యపుస్తకాలు, 20వేల నోట్ బుక్‌లను ఆయా ప్రధానోపాధ్యాయులకు తమ పాఠశాలలకు తీసుకు వెళ్లారు. విద్యార్థులకు దుస్తుల పంపిణీ త్వరలో చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

మర్పల్లి : ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, బుక్కులను అందచేసినట్లు ఎంఈవో విద్యాసాగర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం నుంచి మండలంలోని పాఠశాలలకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులను వాహనాల్లో తరలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న పుస్తకాలు పంపిణీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌడాపూర్‌లో..

కులకచర్ల : చౌడాపూర్ మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను సీఆర్పీలు అందజేశారు. అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చౌడాపూర్ కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తావుర్యనాయక్, సీఆర్పీలు రాఘవేందర్, విజయ్, గాంగ్య, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్పల్లిలో ఉపాధ్యాయులకు పుస్తకాలను అందజేస్తున్న ఎంఈవో విద్యాసాగర్

వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

పూడూరు, జూన్ 10 : భారీ వర్షాలు కురువక ముందే వంతెన నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని పరిగి డివిజన్ డీఈ సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండల కేంద్రానికి వెళ్లే పీఆర్ రోడ్డుపై నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. మండల కేంద్రానికి వంతెన నిర్మాణం త్వరగా పూర్తి కాకుంటే వర్షాలతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. ఈ నిధులు గత సంవత్సరంలోనే మంజూరు కాగా అసెంబ్లీ ఎన్నికలతో కొంత జాప్యం జరిగిందన్నారు. సుమారుగా రూ.కోటి 48లక్షలతో బీటీ రోడ్డు వంతెన నిర్మాణం పనులు చేయిస్తునట్లు పేర్కొన్నారు. వీరితో పాటు పీఏసీస్ సొసైటీ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

బొంరాస్‌పేట, జూన్ 10 : దుద్యాల మండలంలోని 45 మంది లబ్ధిదారులకు సోమవారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ దానయ్య కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 75 మందికి రూ.1,00116 చొప్పున రూ.75,08,700 మంజూరయ్యాయని తహసీల్దార్ చెప్పారు. సోమవారం పోలేపల్లి, హకీంపేట, లగచెర్ల, దుద్యాల గ్రామాల్లోని 45 మందికి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను అరికట్టండి

కొడంగల్, జూన్ 10: పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులతో ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, బెల్ట్ షాపులను అరికట్టి యువత భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ గుల్షన్ ఎక్సైజ్ అధికారులను కోరారు. సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల వల్ల యువత విచ్చల విడిగా మద్యం సేవించి రోడ్డుపై వాహనాలు నడపడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. కాబట్టి ఎక్సైజ్ అధికారులు బెల్ట్‌షాపులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షేక్‌రుమాన్, ఎండీ సర్తజ్ హుస్సేన్, ఎండీ షాన్వాజ్ హుస్సేన్, సయ్యద్ బాబా, ఎండీ ఇబ్రహీం, సయ్యద్ అర్షద్, అలిఖాద్రి పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు

పెట్రేగిపోతున్న దొంగలు

- తాళాలు వేసిన ఇంటికి మాటు వేస్తున్న దొంగలు
- మండలంలో వరుస దొంగతనాలు
- ప్రధాన రోడ్డు పక్కనే దోపిడీ
- ఆలయాలను సైతం వదలని వైనం..

మొయినాబాద్, జూన్ 10 : తాళం వేసి ఉన్న ఇండ్లకు మాటు వేసి.. తాళాలను పగుల గొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు. దొంగతనం చేసే ముందు రోజు ఆ ప్రాంతాల్లో గస్తీ వేస్తున్నారు. దొంగతనం చేయడానికి వారికి అనుకూలించే విధంగా ఆ ప్రాంతాన్ని ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి గస్తీ వేస్తున్నారు. వారు గస్తీ కొడుతున్న సమయంలో ఇంటికి తాళం వేసి ఉంటే ఆ ఇంటిని టార్గెట్‌గా చేసి తాళాలు పగుల గొట్టి దొంగతనానికి పాల్పడి ఇంట్లోని నగదు, విలువైన నగలను చోరీ చేస్తున్నారు. గ్రామాల్లో చేయడంతో పాటు ప్రధాన జాతీయ రహదారుల పక్కనే ఉన్న దుకాణాలు, ఇండ్లలో కూడా దొంగతనం చేస్తూ పోలీసులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారు. మొయినాబాద్ మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ దొంగలు హల్‌చల్ చేస్తున్నారు.

బెంబేలెత్తుతున్న జనం

మొయినాబాద్ మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. గ్రామాల్లో దొంగతనం చేయడంతో పాటు జాతీయ రహదారుల పక్కన ఉన్న దుకాణాలు, ఇండ్లలో సైతం దొంగతనాలు చేస్తున్నారు. దొంగతనాలు చేస్తున్న వ్యక్తులు పోలీసుల కంటపడకపోవడంతో దొంగలు రోజు రోజుకూ పెట్రేగిపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో నాలుగు నుంచి ఐదు చోరీలు జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

ఆలయాలను సైతం వదలకుండా

సాధారణంగా దొంగలు తాళాలు వేసిన ఇండ్లను లక్ష్యంగా పెట్టుకుని దొంగతనాలకు పాల్పడుతారు. అయితే ఆలయాల్లో కూడా వరుస చోరీలకు పాల్పడుతున్నారు. కానుకల హుండీలను పగుల గొట్టి నగదును అపహరిస్తున్నారు. మొయినాబాద్ మండలంలో వారం రోజుల్లో రెండు సార్లు వరుసగా వెంటవంటనే ఆలయాల్లో హుండీ దొంగతనం జరిగింది. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలోని కట్టమైసమ్మ ఆలయం, నాగిరెడ్డిగూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో హుండీని ఆలయం నుంచి దొంగిలించి నగదును అపహరిస్తున్నారు.

జాతీయ ప్రధాన రహదారుల పక్కనే

హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై రాత్రి, పగలు అనకుండా వాహనాల రాకపోకలు సాగిస్తుంటారు. అయినా ఎవరికీ భయపడకుండా వారికి ఉన్న నైపుణ్యం ప్రకారం జాతీయ రహదారి పక్కనే ఉన్న దుకాణాలు, ఇండ్లలో దొంగతనాలు చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ కారు మెకానిక్ షెడ్‌లో గుర్తు తెలియని దుండగులు కారు బ్యాటరీలు, ఆయిల్‌ను దొంగిలించారు. అదే విధంగా మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కను ఓ భవనంలో సెల్లార్‌లో నివాసం ఉంటున్న ఒకరి ఇంట్లో గుర్తి తెలియని వ్యక్తులు దొంగతనం చేసి నగదు, చీరలను దొంగిలించారు. ఆ ఇంట్లో దొంగతనం చేసారని కొందరిని అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినప్పటికీ ఆ దొంగతనం కేసులో అసలు నిందిలను నిర్ధారించలేకపోయారు.

పోలీసుల గస్తీ కరువైందా..?

రాత్రి సమయంలో పోలీసులు ప్రతి గ్రామంలో పెట్రోల్, మొబైల్‌గస్తీ చేస్తుంటారు. ఆరు నెలల నుంచి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఆ విధుల్లో బిజీగా ఉన్నారా..? లేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా..? అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. దొంగతనం చేస్తున్న దుండగులు పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న ఏరియాను పసిగడుతూ మరో ప్రాంతంలో దొంగతనాలకు ప్పాడుతున్నారా..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

మొయినాబాద్‌లోని సురంగల్‌లో దొంగలు పగుల గొట్టిన హుండీ

స్పెషల్ టీంను ఏర్పాటు చేశాం

దొంగతనాలను నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేస్తాం. ఆరు నెలల నుంచి ఎన్నికలు ఉండటంతో ఎన్నికల విధుల్లో బిజీగా అయ్యాం. దొంగలను పట్టుకోవడానికి ముగ్గురితో ప్రత్యేక క్రైం టీంను ఏర్పాటు చేశాం. మరింత గస్తీ పెంచి దొంగతనాలను అరికడుతాం. ప్రజలు ఎవరు కూడా అధైర్యపడొద్దు.

- పవన్‌కుమార్‌రెడ్డి, సీఐ, మొయినాబాద్

తరుచుగా దొంగతనాలు జరుగుతున్నాయి

గ్రామాల్లో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. సురంగల్, నాగిరెడ్డిగూడలోని ఆలయాల్లో దొంగతనాలు జరిగాయి. ఆలయాల్లో తరుచుగా దొంగతనాలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా పోలీసులు గ్రామాల్లో గస్తీ వేస్తున్నట్లుగా లేదు. అప్పట్లో పోలీసులు పెట్రోలింగ్‌కు వచ్చినప్పుడు గ్రామంలో ఒక వ్యక్తి సంతకం తీసుకునే వారు. కానీ ఇప్పుడు అది కరువైంది. పోలీసులు గ్రామాల్లో గస్తీ పెంచి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతున్నాం.

- కమ్మరి యాదరిగిచారి, సురంగల్

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు..

- మండలంలోని బాకారం గ్రామంలో రాయనోళ్ల ఉపేందర్‌యాదవ్ మార్చి 31వ తేదిన ఇంటికి తాళం వేసి యాత్రకు వెళ్లగా దొంగలు రాత్రి సమయంలో ఇంటి తాళాలు పగుల గొట్టి ఇంట్లో పెద్ద ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు దొంగిలించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ జరిపి నేపాల్ దేశానికి చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లుగా సమాచారం. కానీ దొంగలు నేపాల్ పారిపోవడంతో కేసు మిస్టరీగా మారింది.
- మండల కేంద్రంలోని అప్పోలో ఫార్మసీకి ఎదురుగా హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి పక్కన సురంగల్ గ్రామానికి చెందిన కె రవీందర్‌రెడ్డి మే 10వ తేదీన తన యూనికాన్ బైక్‌ను పార్కింగ్ చేయగా, పట్ట పగలు దొంగిలించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఈ కేసును ఛేదించడంలో అష్టకష్టాలు పడుతున్నారు.
- మండల పరిధిలోని గాయత్రీ ఆలయం సమీపంలో హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి పక్కన కారు మెకానిక్ షెడ్‌లో మే 18వ తేదీన రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగుడు ఆటోలో వచ్చి షాపు ఎదురుగా జాతీయ రహదారి పక్కనే పార్కు చేసి కారు మెకానిక్ షాపులోనికి వెనుక భాగం నుంచి చొరబడ్డాడు. సీసీ కెమెరాలను గమనించి దొంగ సీసీ కెమెరాల వైరింగ్ కట్ చేశారు. అనంతరం షాపులోని 10 కార్ల బ్యాటరీలు, కారు మోటర్ ఆయిల్ డబ్బాలు దొంగిలించారు. షాపు యాజమాని సీసీ కెమెరాల దృశ్యాలతో కూడిన ఫిర్యాదు పోలీసులకు ఇచ్చాడు. కానీ దొంగను పోలీసులు ఇప్పటి వరకు పట్టుకోలేరు.
- మండల కేంద్రంలోని సిద్దార్థ కళాశాల భవనం సెల్లార్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి ఇంట్లో మే 25వ తేదీన దొంగలు రూ.2 లక్షల నగదు, చీరలను దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్లాస్టిక్ కాగితాలను ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న ముగ్గురు మహిళలు సెల్లార్‌లోనికి వెళ్లినట్లుగా కళాశాల వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో దృశ్యాలు రికార్డు అయ్యింది. అనుమానితులను పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారణ జరిపి నిందితులు వాళ్లేనని నిర్ధారించి వారి నుంచి రూ.లక్షా 10 వేలు రికవరీ చేసి బాధితుడికి అప్పగించినట్లు తెలిసింది.
- సురంగల్ గ్రామంలో కట్టమైసమ్మ దేవాలయంలో మే 30వ తేదీన ఆలయంలోని కానుకల హుండీని ఆలయం నుంచి చెరువులోనికి ఎత్తుకెళ్లి హుండిని పగులగొట్టి అందులో ఉన్న నగదును దొంగిలించారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు.
- మొయినాబాద్‌లోని నాగిరెడ్డిగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఈ నెల 2న రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయంలోని కానుకల హుండీని ఎత్తుకెళ్లి ఆలయం పక్కనే ఉన్న పాఠశాల ఆవరణలో హుండీ పగుల గొట్టి అందులోని నోట్లను దొంగిలించారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టండి

పూడూరు, జూన్ 10 : చినుకు పడితే చిత్తడిగా మారి గుంతలో వర్షపు నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి నుంచి లాల్‌పహాడ్ వరకు రోడ్డు బాగు చేయాలని పరిగి డివిజన్ ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగడి చిట్టంపల్లి నుంచి లాల్‌పహాడ్ వరకు బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిందని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ ఆధికారులు రోడ్డు బాగుచేయించాలని కోరారు. లేని పక్షంలో అన్ని గ్రామాల ప్రజలతో ధర్నా చేస్తామని హెచ్చరించారు. వీరితో పాటు ఎం.శేఖర్, కె.రాజు, నర్సింహులు, నిఖిల్ వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

In respect of Sy.No.387/A, presently recorded in Dharani in two parts as Sy. No. 387/ఆ/2/1/1/1 (Ac.0-33 Gts.,) and 387/ఆ/3/1/1/1 (Ac.0-04 Gts.,), Total admeasuring Ac.0-37 Gts., situated at Yelwarthy Village, Shankerpally Mandal, Ranga Reddy District, a Suit for Declaration of title and consequential Perpetual Injunction, and to Declare the Registered Sale Deeds, Vide Document Nos.3021/2023 and 3709/2023 as null and void, was filed by my client Smt. Chitlapally Vijaya Lakshmi D/o@ Gandeti Shankaraiah, W/o. Chitlapally Shanthaiah, R/o. H.No.6-8-61/7F, Gandhi Nagar, Tandur Town and Mandal,Vikarabad District, which is pending on the file of Hon'ble Junior Civil Judge, Chevella Court, Ranga Reddy District. My client came to know that 1.Ashireddygari Kanthi Reddy S/o. Late Penta Reddy, 2. Gudati Rajender Reddy S/o. Satyanarayana Reddy, are trying to alienate the above property. Since the suit is pending and since the rights of my client are not yet crystalized and general public is hereby cautioned not to deal with the above property. My client is going to take appropriate steps before the Hon'ble Court. Not with standing this notice should somebody deals with the above land with anybody above mentioned, they shall be doing at their own risk and same shall not be binding on my client.

Sd/- E.Venkataiah, Advocate
Off: 5-1-125, Gowliguda, Hyderabad-12.
9441729463/9391266369